# మోసాయ స్వాహా




టి.యస్.యస్.రంగనాథ్

పేరుకు మనుష్యులమై పేరుకు పోయాం
స్వార్థమనే ఊబిలో కూరుకుపోయాం
మనల్ని మనమే మింగేస్తున్నాం
మనిషిని చూస్తే భయపడుతున్నాం
మోసగాడే మోసపోయే మోసపు రోజులివి
ఎవడు మోసగాడో! ఎవడు కాడో!

* * *

**మో**సాలకు మారుపేరు వాడు వాడి పేరు సముద్రుడు ఏ వ్యక్తిత్వాన్ని యెలా మోసగించాలో, యే వయస్సులో యెలా ప్రవర్తించాలో వాడికి కొట్టిన పిండేకాదు—రుబ్బిన పప్పుకూడ

మధ్యాహ్నం పన్నెండు కావచ్చింది కడుపులో యెలుకలతోపాటు పందికొక్కులూ పరుగెడుతున్నాయి. జేబు చూసుకున్నాడు తొమ్మిదింబావలా వుంది. భోజనానికని బయల్దేరాడు ఆ రోజు వాడి అదృష్టం బాలేదు. లేకపోతే ఆ సరికి వాడి జేబులో కనీసం ఓ వంద కాయితం వుండేది

"ఏవిటో యివాళ లేవగానే యెడంకన్ను అదిరింది" అనుకుంటూ వెళుతున్నాడు

సముద్రుడికి రెండు గజాలముందు ఖాళీ కొబ్బరినూనె డబ్బా పట్టుకుని, ఓ భుజానికి ఖాళీసంచి తగిలించుకుని నడుస్తున్న ఓ కుర్రాడు కాలికేదో తగిలి కింద పడ్డాడు వాడు యెనిమిదేళ్ల వాడిలా కనబడతాడు కానీ పదకుండేళ్లుంటాయ్. సముద్రుడు సానుభూతితో వాడి దగ్గర ఆగాడు జేబులోంచి పడిపోయిన చిల్లర యేరుకుంటున్నాడు వాడు. సముద్రుడు వాడికి సాయపడ్డాడు. ఏరిన డబ్బు గబగబ లెక్కపెట్టి యింకా పన్నెండు పైసలుండాలి అన్నాడు ఆదుర్దాగా వాడు.

ఇద్దరూ కలిసి కాస్సేపు వెదగ్గా పదిపైసలబిళ్ల రెండు పైసలబిళ్ల దొరికాయి ఆనందంగా వాడు సముద్రుడ్నిచూసి నవ్వి డబ్బా, సంచి అందుకున్నాడు.

"నీ పేరేమిటి?" అని ముద్దుగా అడిగాడు సముద్రుడు 'సాయి' అని అంతకన్నా ముద్దుగా జవాబిస్తూ, "మీ పేరు సముద్రుడా?" అన్నాడు మెల్లగా సముద్రుడిలో కెరటాలు గుద్దుకున్నాయ్. "నీకెలా తెలుసు?" నోరు తెరిచాడు సముద్రుడు. సాయి సముద్రుడి చేతివంక చూశాడు "సముద్రుడు" అన్న పచ్చబొట్టు కుడిచెయ్యిమీద వుంది. సముద్రుడికి నవ్వొచ్చింది

"గట్టివాడివేనోయ్!" అని మెచ్చుకుంటూ సాయి తల నిమిరాడు

సముద్రుడి చేతికున్న ఉంగరం చూశాడు సాయి వెంటనే తన చెయ్యి చూసుకున్నాడు "అయ్యో! నా ఉంగరం" అంటూ చుట్టూ వెతుక్కోసాగాడు.

"ఉంగరమా!" సముద్రుడిలో కెరటాలు పొంగాయి. సాయికన్నా శ్రద్ధగా వెతకసాగాడు "అదిగో" ఆనందంగా అరిచాడు సాయి మూడడుగుల దూరంలో పిల్లల ప్రేటన్‌లో వున్న ఉంగరం యిసుకమీద పచ్చగా మెరుస్తూండడం చూశాడు సముద్రుడు అతనిపాదం కదలబోయింది అంతలో సాయి దాన్నందుకున్నాడు.

"ఏదీ చూడనీ" అంటూ సాయిని సమీపించాడు సముద్రుడు నంగి నంగి నవ్వుతో

"అమ్మో! నేనివ్వను" అంటూ ఉంగరాన్ని అటు తిరిగి వేలికి పెట్టుకుని ఆ చేతిని నిక్కరు జేబులో కుక్కేశాడు సాయి.

"వీడు గట్టి పిండమే!" అనుకున్నాడు సముద్రుడు

ఉక్కు పిండాల్నే లెక్క చెయ్యని సముద్రుడికి వీడొక లెక్కా!

సాయి కొట్టువైపు నడిచాడు

సముద్రుడు అక్కడే నిలబడి సాయివైపు చూస్తూ జేబులోంచి చార్మినార్ సిగరెట్ పాకెట్, అగ్గిపెట్టె తీసి సిగరెట్ వెలిగించి గట్టిగా దమ్ము పీల్చాడు. సముద్ర తరంగాలకు వాయుదేవుడు బలమిచ్చేలా సముద్రుడిలోని కెరటాలకు తోడ్పడతాడు చార్మినార్ పొగదేవుడు. ఆ రోజు అతనికి తగిలిన మొదటి కేసదే. ఆ వుంగరాన్నెలా కాచెయ్యాలా అన్న ఆశ అప్పటిదాకా వేధించిన ఆకలిని మింగేసింది "వీడంత తేలిగ్గా మోసపోయేలాలేడే. ఎలా ?" అనుకుని తన పథకాల పట్టీని తిరగేసుకోసాగాడు.

సాయి యిచ్చిన వెచ్చాల లిస్టుచూసి పొట్లాలు కడుతున్నాడు కొట్టతను. కొట్టుముందు నుంచుని చాక్లెట్లు, బిస్కెట్లు వున్న సీసాలవైపు ఆశగా చూస్తున్నాడు సాయి ఆ కొట్టుకు కాస్త దగ్గరగా వచ్చి దమ్ముకొడుతూ సాయి వంక చూస్తున్నాడు సముద్రుడు గంభీరంగా

కొట్టువాడు పొట్లాలన్నీ సాయి సంచిలో వేసి

# వినతి

స్వాగతము గణపతీ !
స్వాగతము నీకిదే !
రారమ్ము విఘ్నేశ !
రమ్ము మా ఇంటికి

ఏనుగూ వదనముతో
ఏకదంతము దాల్చి
ఎలుక వాహనమెక్కి
వేగమే రారమ్ము

విఘ్నాల కధిపతివి
ఎలుకనే యెక్కెదవు
కుడుములను ఉండ్రాళ్ళు
కూర్మితో మెక్కెదవు.

పానకము వడపప్పు
పనసమామిడిపళ్ళు
పళ్ళెరములను నింపి
భక్తితో నీకిడుదు

ముంగిట్లో ముత్యాలు
ముదమార జల్లితిమి
ప్రేమతో పిలిచితిమి
ప్రియమార రావయ్య

పాలవెల్లిని దెచ్చి
భక్తితో గట్టాము.
పత్రియును పుష్పాలు
పళ్ళాల నింపాము

కుడుములను ఉండ్రాళ్ళు
కూర్మితో నీకిత్తు
విఘ్నాల పోద్రోలి
విద్యలను మాకిమ్ము

విద్యతోనే మాకు
వినయంబు నొసగుమా
వినయ మొసగని విద్య
హేతువగు నాశముకు

బొజ్జగల దేవుడవు
గుజ్జువేల్పువు నాదు
బుద్ధిమంతులలోన
పసగ శ్రేష్ఠుడవౌదు

వ్యాసముని చెప్పంగ
వ్రాసితివి భారతము
గంటమాపక వ్రాయ
గైకొంటి వొక ప్రతిన

బుద్ధిమంతులలోన
పోటి యెవ్వరు నీకు
కొమరునే ఓడించి
కూర్చుంటి గద్దెపై

ఏ కార్యమునకైన
విఘ్నములు రాకుండ
ప్రథమమున అర్చింత్రు
ప్రమదాధిప !! నిన్ను

భాద్రపద చతుర్థిని
పగటివేళను నిన్ను
ముల్లోకముల ప్రజలు
ముదముతో పూజింత్రు

ప్రణవంబు నీ రూపు
పరమంబు నీ పదము
నిత్యంబు నినుగొల్వ
నిర్వాణ సుఖమబ్బు

ఏకవింశతి పత్రములతో
ఎంతో భక్తిని పూజసేతును
సకల సంపద లిచ్చిపోవుము
సౌఖ్యములతో మమ్ము గణపతి

—చీమకుర్తి వెంకటేశ్వర్లు

యెంతయిందో చెప్పగా సాయి యిచ్చాడు సాయి చేతిలో ఓ అర్ధరూపాయి మిగిలింది

అది కొట్టతనికిస్తూ, "ఆ చాక్లెట్లు రెండు కావాలి" అంటూ కేడ్‌బరీస్ చాక్లెట్లున్న సీసా వైపు చూపించాడు

కొట్టతను, "రెండు రావు నాయనా ! ఒక్కొక్కటి నలభైపైసలు" అనేసరికి సాయి నిరాశతో,

"సరే ఒకటే యివ్వండి" అని చాక్లెట్‌తోపాటు పదిపైసలు తీసుకుని సరంజామాతో అక్కడినుండి కదిలాడు

"దొరికాడు నాయాలు !" అనుకున్న సముద్రుడు సిగరెట్ విసిరేసి కొట్టుదగ్గరికివచ్చాడు జేబులోంచి తొమ్మిది రూపాయలు తీసి కొట్టతని కిచ్చి కాడ్‌బరీస్ చాక్లెట్లు యెన్నొస్తే అన్నివ్వమన్నాడు అతను ఇరవైరెండు చాక్లెట్లు ఓ ట్రాన్స్‌పెరెంట్ ప్లాస్టిక్ కవర్లోవేసి సముద్రుడి కందించి ఇరవైపైసలు రిటర్న్ చేశాడు

తినేస్తే అయిపోతుందన్నట్లు సాయి చేతిలోని చాక్లెట్‌ని చూసుకుంటూ వెళుతున్నాడు వాడి చుట్టుపక్కల ఎవ్వరూలేరు సముద్రుడు ఒకటో కాలం పరుగుతో సాయిని చేరుకున్నాడు సాయి సముద్రుడ్ని చూసి నవ్వాడు ఆ వెంటనే వాడి దృష్టి చాక్లెట్లమీద పడింది

"అదెవరికి ?" అన్నాడు వాడాశగా

"నాకు నీలాంటి బుల్లి తమ్ముడున్నాడు. వాడి కివంటే చాలా యిష్టం" కల్పించాడు సముద్రుడు

"నాకూ చాలా యిష్టం" సాయి వాటివైపే చూస్తున్నాడు

"కావాలా ?" ఆశ చూపాడు సముద్రుడు.

"ఇస్తారా" ఆశపడ్డాడు పాపం ! సాయి

"మరివి నీకిచ్చేస్తే, నువ్వు నాకేం యిస్తావ్?" అన్నాడు సముద్రుడు చుట్టూ ఓసారి చూసుకుని దూరంగా ఎవరో ఆడమనిషి అటుగా వస్తూండడం సముద్రుడు చూడకపోలేదు

"నా దగ్గరేం లేదే" అన్నాడు సాయి అమాయకంగా

"మా తమ్ముడికి ఉంగరం అంటే భలే యిష్టం" సముద్రుడిలో కెరటాలు క్రమంలో ప్రవహిస్తున్నాయి

సాయి ఒక్క క్షణం ఆలోచనలో పడ్డాడు

"ఉంగరం యిస్తే 'అన్నీ' యిచ్చేస్తారా ?" అని అడిగాడు సాయి కొండంత ఆశతో

"ఓ" సముద్రుడు వాడి ఆశకు ఆజ్యం పోశాడు వెంటనే సాయి చేతిలో వున్న నూనెడబ్బా కిందబెట్టి ఆ వేలికున్న వుంగరాన్ని తీసి చేత్తో పట్టుకుని "ముందు చాక్లెట్లు యివ్వండి" అన్నాడు తెలివిగా

సముద్రుడు నమ్మకంగా వాడి చేతికందించాడు

సాయి ముఖంలో ఆనందం వెల్లివిరిసింది మాట ప్రకారం సాయి ఉంగరాన్ని సముద్రుడికిస్తూ అటువైపు వస్తున్న ఆడమనిషిని చూసి "అమ్మో ! మా అమ్మ" అన్నాడు

సముద్రుడు ఏమాత్రం ఆలస్యం చెయ్యకుండ ఆ వుంగరాన్నందుకుని క్షణంకూడ అక్కడుండక దాన్ని జేబులో వేసుకుంటూ, వెనుదిరిగి చూడకుండా చకచకా వెళ్లిపోయాడు

'అమ్మ' అన్న ఆడమనిషి సాయి వైపు చూస్తూ ఏ సంబంధమూ లేనట్లు అతని పక్కనుండి వెళ్లిపోయింది

సాయి నవ్వుకుంటూ సముద్రుడివైపు చూశాడు సముద్రుడు నాలుగో కాలంలో నడుచుకు పోతున్నాడు సాయి సంతోషంగా యింటి ముఖం పట్టాడు

ఆ ముందురోజే సాయి తండ్రి రూపాయిన్నర పెట్టి కొనిపెట్టిన 'ఇత్తడి వుంగరం' అది — అని సాయికి బాగా తెలుసు ●



